గ్రైపెలిక్స్
బిళ్ళలు
ఆకీర్ణ. అంత్ర. లివరు. వ్యాధులకు, పక్షాయు దము. బలవర్ధకసంజీవి.
ది సింథెటిక్ మెడికల్ ప్రొడక్ట్స్
ఒంగోలు. మద్రాసు.
స్టాకిస్టు-స్టాండర్డు డ్రగ్&కెమికల్సు కో, పి. టి. మద్రాసు.
ఆంధ్రదేశమున ఏజంట్లు కావలెను.

ఆంధ్రపత్రిక

17-4-48

300003

శరీరమును
అమిత శక్తివంతముగా చేయుటకు, రక్త మును వృద్ధిపరచుటకు 38 ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగాంచిన మా
ఆతంక నిగ్రహమాత్రలు
సేవించండి. 32 మాత్రల డబ్బీ రు. 1-4-0 కోరినచో క్యాటలాగు ఉచితము.
ఆతంక నిగ్రహ ఫార్మసీ,
26, గ్రాండ్వే, :: మద్రాసు.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 15 SATURDAY 17th APRIL 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

ఆధునికాంధ్రాభ్యుదయానికి మూలపురుషుడు వీరేశలింగం

జనవాక్యనిర్ధారణ ద్వారా ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు

ఫ్రెంచి అధికారుల సమాలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: ఇండియాలో వున్న ఫ్రెంచి భూభాగాల భవిష్యత్తును (పుదుచ్చేరి, చంద్రనగరం, మహి) జనవాక్య నిర్ధారణ సూత్రం ద్వారా నిర్ణయించవలెనని ఫ్రెంచి, భారత ప్రతినిధులు ఒక సమాధానానికి వచ్చారని తెలుస్తోంది. జనవాక్య నిర్ధారణ సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయవలెనని భారత ప్రభుత్వం ఉద్ఘాటించిందని కూడా తెలుస్తోంది.

రిపరెండం న్యాయపూర్వకంగా జరగగలదని కూడా భారత ప్రభుత్వం ఫ్రెంచి వారికి హామీ యిచ్చింది. ఇండియాతో ఫ్రెంచివారు స్నేహం చెడగొట్టకోవుండాలంటే ఫ్రెంచి ఇండియాను వదలివేయటమే శ్రేయస్కరమైన మార్గమని చంద్రనగర సంయుక్త కార్యాచరణ సంఘ ప్రతినిధి బి. హెచ్. ఖార్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రొక్సాస్ మరణం

మనిలా, ఏప్రిల్ 15: ఫిలిప్పీన్ దీవుల అధ్యక్షుడు మాన్యుయల్ రొక్సాస్ నేడు మనిలాలో హృదయచలన మాగిపోవుటవల్ల మరణించెను. క్లార్కు ఫీల్డులో అమెరికన్ విమానాధికారుల సభలో కమ్యూనిస్టులపై ధ్వజమెత్తు ఉపన్యాసము గావించిన మీదట ఈయనకు హృద్రోగము పొడసూపెను. ఈయన వయస్సు 55. 1922 సం॥లో రొక్సాస్ ప్రజాప్రతినిధి సభకు ఎన్నికయినాడు. 1934 సం॥ వరకు ఆయన ప్రజాప్రతినిధి సభ స్పీకరుగా నుండెను. 1948 సం॥ ఏప్రిల్‌లో కామన్‌వెల్త్ యుద్ధమంత్రి అధ్యక్షుడగు సర్జియో ఓస్మీరా సోస్కీ అధ్యక్షుడుగా నెన్నికయినాడు. 1947 సం॥ జులై 4 తేదీ ప్రెసిడెంటు, ట్రూమెన్ ఫిలిప్పయినులను రిపబ్లికుగా ప్రకటించినప్పుడు రొక్సాస్ దానికి ప్రథమ అధ్యక్షుడయ్యెను.

జిన్నాతో గఫార్‌ఖాన్ సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: పాకిస్థాన్ గవర్నర్ జనరలైన మహమ్మదాలీ జిన్నాతో, ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ యీరోజున 90 నిముషములపాటు సంభాషించాడు. ఈ సంభాషణలు పాకిస్థాన్ ప్రభుత్వ భవనంలో జరిగాయి. పాకిస్థాన్ ప్రజాసామాన్య క్షేమధోరణను ఆదర్శంగా పెట్టుకొని, పాకిస్థాన్‌లోని వివిధ వర్గాలను సమైక్య పర్చాలనే ప్రయత్నానికి సంబంధించే యీ ఉభయుల సంభాషణలు నడిచినట్లు తెలుస్తున్నది.

జిన్నాతో సంభాషణలు చాల సమరసంగా సాగాయని, పాకిస్థాన్ ప్రభుత్వానికి ప్రజలకు చెందిన విషయాలను కూలంకుషంగా చర్చించామని గఫార్‌ఖాన్ విలేకరులకు చెప్పారు. నిన్న డా॥ ఖాన్‌సాహెబ్ గూడా జిన్నాతో సమావేశమైనాడు.

ఇండియా పాకిస్థాన్ సమాలోచనలు

ఫలప్రదమయే అవకాశం

కలకత్తా, ఏప్రిల్ 15: ఇండియా-పాకిస్థాన్ సమస్యలపై ఉభయ ప్రతినిధి వర్గాలూ కలకత్తాలో జరుపుకున్న చర్చలు సామరస్య సానుభూతులతో జరగనున్నాయనీ, చర్చలు ఫలప్రదం కాగలవని ఆశింపబడుతోందనీ, ఒక ప్రకటన నేడు వెలువడింది. రేపు 10 గంటలకు మళ్లీ సమావేశం జరుగుతుంది.

ఏప్రిల్ 28 న ఆహార మంత్రులసభ

ప్రధానివిజ్ఞప్తి ఆహ్వానాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారతఆహార శాఖామంత్రి జైరాందాస్ దౌలత్‌రాం ఏప్రిల్ 28 తేదీన సమావేశం చేస్తున్న ఆహారమంత్రి సమావేశానికి హాజరు కావలసిందని రాష్ట్ర ఆహారమంత్రులకు, సంస్థాన ఆహారమంత్రులకు ప్రధాని పండిట్ నెహ్రూ ఆహ్వానాలు పంపించాడు.

దేశ ఆహారపరిస్థితినిగూర్చి మాత్రమే గాక, ఒరిస్సా, మధ్య ప్రాంతంలో పరిస్థితి ఏవిధంగావున్నదీ, భారత ప్రాంతాలు సరఫరా ఎల్లా ఎక్కువ చేయాలీ, రవాణా సౌకర్యాలు క్రమంగా లేమనిగు, కంట్రోలు రద్దుచేయటం, మొదలైన విషయాలన్నిటినీ మీద సమగ్రంగా చర్చిస్తారు.

పంతులుగారి శతవార్షికజయంతిఉత్సవాల ప్రారంభిస్తూ డాక్టర్ సి. ఆర్. రెడ్డి ప్రశంస

'అవ్వారంగాల్లోకి దుర్ఘటమైన సంఘ సంస్కరణలో అగ్రగామియైవీరుడైనవాడు'

చెన్నపురి, ఏప్రిల్ 16: "ఈ నాడు వితంతు వివాహాలు నిరాక్షేపణీయంగా జరుగుతున్నా, బాల్యవివాహాలు శాసనరీత్యా నేరమైనా, స్త్రీలకు ఆస్తిహక్కులు లభించినా, వర్ణాంతర వివాహాలు సాధ్యమైనా, కులవివక్షతలు సమసినా మనమందరం కృతజ్ఞతతో వీరేశలింగంగారి ప్రతిభాజ్యోతికి హారతులిచ్చి వారి స్మృతిని చిరస్థాయి చేయాలి." అని డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు రాజాజీహాల్‌లో శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులుగారి జన్మదినశతాబ్ది జయంత్యుత్సవం సందర్భంలో ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

"ఆంధ్రదేశంలో విప్లవభావవ్యాప్తికి మూలపురుషుడైన" పంతులుగారి కృషినీ త్యాగాలనూ నభకు అధ్యక్షతవహించిన శ్రీ గాడివర్ల హరినరోత్తమరావుగారు ప్రశంసించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు, మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు, శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ గిడుగు వెంకటసీతాపతి, శ్రీ టి. వి. కళ్యాణసుందరం మొదలియార్, శ్రీమతి కొక్కిలీదేవి, డా॥ పి. సుబ్బరాయన్, శ్రీ పి. వెంకయ్య, శ్రీమతి ఏ. వి. కుట్టిమాలు అమ్మాళ్‌గారు, మొదలగు పలువురు పురప్రముఖులు, ఆంగ్లులు, తమిళులు, మళయాళీలు, కన్నడిగులుకూడా సభకు వచ్చారు.

చెన్నపురి, సంగీతకళాశాలవారి ప్రార్థనతో సభ ప్రారంభమైంది. వీరేశలింగ జన్మదిన శతాబ్ద వర్ధంతిసంఘం స్వాగతోపన్యాసకులు శ్రీ పి. బ్రహ్మయ్యగారు చదివారు.

డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారి ఉపన్యాసం పూర్తిపాఠం ఈ క్రింద ఇవ్వబడింది:

ఝాన్సీ లక్ష్మీబాయివంటి వీరోత్తములున్నప్పటికీ సంఘటితాచరణలో పంపల్ల పిగిపోయిన సైన్యవిప్లవానికి కొద్ది సంవత్సరాలముందు జన్మించాడు వీరేశలింగంగారు. అప్పుడు భారతదేశం అంధకారంలో నూ, నిస్పృహలో నూ మునిగివుంది. బ్రిటిషు అనంతరం మొగలాయీ సామ్రాజ్యం విచ్ఛిన్నమయింది. పాలకుల విలాసభోగాలు, అనమర్థతలవల్ల నూ పునరజ్జీవిత మొందిన మహారాష్ట్ర, జాట్, సిక్కు మొదలగు హిందూసంస్కృతి హిందూజాతుల బలాధిక్యత వాటికినిలువలేకనూ అసామ్రాజ్యం విచ్ఛిన్నమయింది. కాలానుగుణంగా పంచరించలేక ప్రజలలో వైమనస్యాలకు మహారాష్ట్రులే గురై వారి ప్రాబల్యం నశించింది. పశాతశాచారములు ఆదర్శాలనే అంటిపెట్టుకున్న మహమ్మదీయులకు, మహమ్మదీయేతరులను పెనవదన్ని విజ్ఞానవిశాలం పొంది అభ్యుదయకర మార్గాల నవలంబించిన ఇంగ్లాండు జయించింది. మేధావులైనవారు హిందువులలోనిఅంతరంగిక దౌర్బల్యాన్ని గ్రహించి, అనునాతరీతిని ఆ ఆంతరంగిక బలాన్ని చేకూర్చుకున్నగాని భవిష్యత్తు ఆశావహంగా ఉండజాలదని భావించారు.

అనంతరం మూడు ఆధారాలనుంచి విశాలం లభించింది. ఐరోపీయ విధానాలననుసరించి మనసభ్యతనూ, ఆచరణరీతిని సంస్కరించడానికి రాజా రామమోహనరాయ్ యత్నించారు. వేదాలు ఉపనిషత్తులు ప్రమాణాన్ని వారుచూపినమాట వాస్తవమే గాని వారిసందేశాలకు పాశ్చాత్యసంస్కృతి ప్రధాన ఆలంబమైనది. ఇందులో దోషమేమీ లేదు, మానవహృదయం సర్వత్ర ఒకటే, పరస్పర సఖ్యతాపమ్మేళనం, ఆధ్యాత్మిక, మతసంబంధమైన విషయాలను పరస్పరం సేకరించి ప్రసాదించడం ఏజాతికి గాని నాగరికతకుగాని హేతుమైనదికాదు. కాని పొరపాటికి మించిన మన అహంభావం ఇందులు అంగీకరించలేదు. పాశ్చాత్య అనుకరణ అని దానిని ఇప్పటికీ దూషిస్తున్నాం. మన ఆభిప్రాయాలను ఇతరులు గ్రహించి అనుసరిస్తుంటే అది మనకు గౌరవప్రదమనీ, ఇతరుల ఆభిప్రాయాలను మనం గ్రహించునప్పుడు అది గౌరవహీనమనీ తలంస్తున్నట్లుంది. ఎవరుతి చేసినవి లాభం, దినుచుతి చేసినవి నష్టం.

రామమోహనరాయ్ ఇంగ్లీషుభాషనుపయోగించారు. అప్పుడు భారతదేశంలో ఇంగ్లీషుభాష మన్న ప్రాముఖ్యవల్ల వారి సందేశాలు వంగదేశంలోనే కాక యావద్దేశం వ్యాపించాయి. అయితే వారి ప్రభావం రాష్ట్రపరిమితమే అయింది. వీరి మాదిరిగానే ప్రబోధంచేసి భావవ్యాప్తి చేసిన కేశవచంద్రసేన్, దేవేంద్రనాథ్ ఠాగూర్, ఈశ్వరచంద్ర విద్యాసాగరలవంటి ప్రతిభావంతులైన నాయకుల ప్రాభవం, అక్కడక్కడ తనరీతిని తప్ప, వంగదేశపరిమితులు నతిక్రమించలేదు. బ్రాహ్మమతం వంగదేశంలో జొచ్చిమందికి వికాసమిచ్చింది. ఇప్పుడు దానిప్రభావం చాల వరకు పన్నగిలిపోయింది. అయినప్పటికీ ఆ పరిమిత ప్రభావమయినా మేలు చేకూర్చింది. భారతదేశంవంటి విశాల ప్రదేశంలో ఏ ప్రతిభను గాని స్థానిక, వర్గ పరిమితులు నిబద్ధంచేయకుండా పుండడం కష్టం.

పశ్చిమభారతంలో వైదికశిలాఖండ పద్యకుడైన మహాపురుషుడు దయానంద సరస్వతి ఉద్భవించాడు. ఆధునికాభ్యున్నతి, సమత్వంలను సిద్ధాంతద్వయంపై హిందూసమాజాన్ని సంస్కరించాలని వారి ఆశయం. అయితే వైదిక ధర్మాల ననుసరించి సమాజం రూపొందాలనీ పురాతన వైభవాన్ని పునస్థాపించాలనీ, అనాటి శిష్టత, నిరాడంబరతలను పునరుద్ధరించాలనీ ఈ సంస్కరణ ప్రధానలక్ష్యం. ఈ మహాపురుషుడు దేశదేశాలు తిరిగి, సభాసమాజాలను కోపాయిస్టులను పోషిస్తూ, ఆత్మప్రతిభ ద్వారానూ తుచ్ఛవిచక్షణా సహితభావ్యం, దీపిలవల్ల సర్వజనల్ని ముగ్ధుని చేశారు.

ఆర్య సమాజం బలవత్తరమైన సంస్థ అని ఖులాసాగా విశాలగడపడానికి తెచ్చి పెట్టిన మతంకాదు. ఔరంగజేబు కాలంలో మహారాష్ట్రజాతిని సంగ్రామానికి సిద్ధపరచడానికి, జాతిచైతన్యానికి, వారి శక్తిని ప్రదర్శించడానికి రామదాసు ఏమి చేశారో దానినే సాధించడానికి గత శతాబ్దంలో దయానందులు కృషిచేశారు. ఆర్యసమాజమతస్థులు పురాతనప్రతిభాగ్నిని ఆరాధిస్తారు. అది ప్రభావంతమైన సంస్థ.

అదే కాలంలో తృతీయజ్యోతి ఉద్భవించింది. భూమిపై ప్రకాశించిన దివ్య జ్యోతులలో అది విశేషమైనది వారు రామకృష్ణపరమహంస. వారి ఆధ్యాత్మిక ప్రబోధంలో మతసాంఘికలక్ష్యాలేవీలేవు అది నిత్య ధవళజ్యోతి ప్రకాశం. పరిమిత మత సాంఘిక లక్ష్యాల కళంకం ఈ ధవళ జ్యోతిని మలినపరచలేదు, వివేకానందాదులు కృషిచేయకముందు ఆ జ్యోతికూడా వంగదేశంలోమాత్రమే ప్రకాశించింది. వాస్తవానికి అది దేశకాలాల కతీతమైనది. విశ్వవ్యాప్తం, నిత్యమైనది.

ఈ ఆధ్యాత్మిక, మానసికసంచలనంలో ఉత్తరభాగంలో ఇతర సంస్కర్తలు వచ్చారు. వీరిలోకెల్ల వీరేశలింగంగారు చిత్రమైనవ్యక్తి. చూడండి! పేదవాడు. సామాన్య తెలుగు పండితుడు ప్రజల్లో ఉత్తమ పీఠము కావడం ఆశ్చర్యంకాదా! అన్ని రంగాలలోకి దుర్ఘటమైనసంఘ సంస్కరణలో అగ్రగణ్యుడై వీరుడైనారు. ఏ సంస్కృత పండితుడు కాని, రమిళ, కన్నడ, మళయాళ పండితుడుకాని, విద్యార్థులు విశృంఖలవర్తనా కల్లోలానికి గురయ్యే ఏ పండితుడుకాని పాఠశాలావరణనుండి విడివడి రణరంగంలోకి దూకినట్లు ఎన్నడైనా విన్నామా? సనాతన సమాజాన్నెదిరించి పోరాడిన పండితుడు, ఆదీ భారతదేశం ఈనాటికంటె విశాల చైతన్యాల్లో ఎంతో వెనకకిబడి, విదేశాలనుంచీ నూతన స్వేచ్ఛా భావాలనుంచీ దూరమైన ఆనాళ్లలో! కాలమే వారికి శత్రువుగావుండి, కాలాన్నే ఎదిర్చి పోరాడి జయించారు.

ఉద్యమానికి సహాయ సంపద

వీరేశలింగం, రాజారావు మోహన్ రాయ్ లాంటి భోగ పురుషుడుకాడు;

(2-వ పేజీ చూడుడు)

రష్యానుంచి అమెరికన్ పత్రికారచయిత బహిష్కరణ

మాస్కో, ఏప్రిల్ 15: రష్యా విదేశాంగ కార్యాలయాధికారులు నేడు రాబర్టు మాగిడాఫ్ అనే అమెరికన్ పత్రికా రచయితను కార్యాలయానికి పిలిపించి, గూఢచారిగా ప్రభుత్వరహస్యాలు తరాతీస్తున్నాడన్న నేరంమీద రష్యానుంచి 3 రోజుల్లో తరలిపోవలసిందని ఆజ్ఞాపించారు.

మాగిడాఫ్ గూఢచారిగా పనిచేస్తున్నాడని ఆతని కార్యదర్శి సెసీలియా సెల్వన్ ఆరోపణచేసింది. మాస్కోలో ఉన్న అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన జాప్యమెంట్లు కొన్ని మాగిడాఫ్ ఫైళ్లలో కూడ చూడడం కట్టడిచేయబడినవీ, అణుశక్తి, విమానరాజాలు, భూగర్భ నిర్మాణాలు మొదలైన రహస్యవిషయాల గురించి నివేదికలు తయారుచేయవలసిందని మాక్‌గ్రాహిల్ కంపెనీవారు ఇతనిని ఆదిగారనీ, సెసీలియా సెల్వన్ ఆరోపణచేస్తు నడపిన లేఖ ఒకటి 'ఇజ్ వెస్టియా'లో ప్రకటించబడింది; ఈలేఖను ఆధారంగా చేసుకొనే రష్యన్ అధికారులు మాగిడాఫ్‌ను బహిష్కరించారు.

కాగా 2, 3 రోజుల్లో రష్యానుంచి పలాయనంబంగా వెళ్లిపోతున్నానని మాగిడాఫ్‌తోటి పత్రికా రచయితలతో సంగాపిస్తుచెప్పాడు.

ముస్లింలను కాంగ్రెస్ వారిగా మార్చే యత్నం

విజయవాడలో ప్రత్యేక సంఘ స్థాపన కృషి

ఏలూరు, ఏప్రిల్ 15: ఆంధ్రరాష్ట్రంలోని ముస్లిములను రాజకీయజ్ఞానం కలగజేసి, వారిని కాంగ్రెస్ వారుగా తయారుచేయవలెనని ఆదర్శంతో ఆంధ్ర రాష్ట్ర యూనియన్ ప్రోగ్రెస్‌కమిటీ అనే పేరుతో ఒక క్రొత్త సంఘాన్ని ప్రముఖ ఆంధ్ర ముస్లిములు రేపు ఏప్రిల్ 18 వ తేదీన విజయవాడలో స్థాపించబోతున్నారు. ఈవిషయమై స్థానిక ముస్లిములతో సంప్రదించటానికి కర్నూలునుండి మౌలానాబియాబాజీగారు (మాజీ యమ్. యల్. సి) నేడిక్కడకు వచ్చారు. ఆయన ఆంధ్రదేశ సంచారం చేస్తున్నారు.

అంబేద్కర్ గారికి వివాహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారత న్యాయశాఖా మంత్రి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారికీ డాక్టర్ మిస్ లక్ష్మి కబీర్‌గారికి, నేడు వివాహం జరిగింది.

ప్రపంచ ప్రళయాన్ని అరికట్టుటకు బ్రిటన్‌లోని తత్వజ్ఞులకృషి

స్టాలిన్, ట్రూమన్లతోసహా వివిధరాజ్యాధిపతులను ఆహ్వానించి శాంతిసమావేశాన్నిజరిపే యత్నం

లండన్, ఏప్రిల్ 15: ప్రపంచ మందలి అన్నిరాజ్యాల అధిపతులను, అగ్రరాజ్యాధిపతులయిన మార్షల్ స్టాలిన్, ప్రెసిడెంట్ ట్రూమన్‌లతోసహా, ఆహ్వానించి వచ్చే సెప్టెంబరు నెలలో లండన్ నగరమందు ప్రపంచ శాంతిసమావేశాన్ని యేర్పాటుచేయుటకు, బ్రిటన్‌లోని, తత్వజ్ఞుల సంఘం ఉద్యమిస్తున్నదని లండన్ రామకృష్ణ మఠాధిపతి, ఇండో బ్రిటిష్ మహాసభ్యుడైన సంఘాధిపతి అయిన స్వామి అద్వయానంద యీరోజున వెల్లడించాడు.

భిన్న రకాలవున్న పాశ్చాత్య ప్రపంచ భౌతికవాద సిద్ధాంతాలను సమన్వయపరచి, సర్వులకు సామరస్య పూర్వకమయిన ప్రాబల్యాన్ని సృష్టించవలసిన యీ తరుణంలో యిటువంటి సమావేశాన్ని యేర్పాటుచేయడం యెంతైనా అవసరం. అధ్యాత్మిక, భౌతికవాదాల మహత్తులను సమతూకంలో వుంచుటకు ప్రయత్నిస్తూ యేకాడయినా ప్రపంచానికి ఉత్తమ సందేశ మివ్వగలది భారతదేశమే అధ్యాత్మికగురువైన (పారమార్థికతత్వంతో కూడుకున్నా) సామ్యవాదమే ప్రపంచ శాంతి నిర్మాణానికి యేనాటికైనా కార్యసాధకమైన, పుణ్యశీలుడు, రామకృష్ణ పరమహంస, మహాత్మాగాంధీ దివ్యసందేశాలకు సరిగా తత్వ అన్వయాలను చెబుతూ, పాశ్చాత్య రాజకీయ భావనలో, వివిధ తత్వాలను సమన్వయంచేయగల ప్రభావాన్ని సృష్టించుటకు, బ్రిటన్‌లోని తత్వజ్ఞ సంఘం ప్రయత్నిస్తున్నది" అని స్వామి అద్వయానంద అన్నాడు. ఇండో-బ్రిటిష్ పర్యటన సాగించుకొని యీయన ఏప్రిల్ 17 వ తేదీన విమానంలో లండన్‌కు బయలుదేరి వెడుతున్నాడు.

లండన్, ఏప్రిల్ 15: ఈమధ్య బెర్లిన్ నగరంపై సోవియెట్ పోలాట విమానంతో డీకొని కూలిపోయిన బ్రిటిష్ విమానమునకు, నష్టపరిహార మివ్వవలసిందని, (రష్యాతో సోవియెట్ వైమానికునిదేనని తేలినపక్షంలో) రష్యన్ ప్రభుత్వమును అడుగుతామని లార్డు కాన్సలరు జోవిట్ ప్రభువు నేటిరాత్రి ప్రభువుల సభలో తెలియజేశాడు.

ఆట్లాంటిక్ రాజ్య సమాఖ్యకై ఆలోచన

కెనడాకు బెల్జియంప్రధాని ప్రయాణం

ఒట్టావా, ఏప్రిల్ 15: పశ్చిమ యూరోప్ సమాఖ్యను అట్లాంటిక్ సమాఖ్యగా విస్తరించజేసే అవకాశాలను పరిశీలించటానికై కెనడా ప్రభుత్వంతో సంప్రదించే నిమిత్తం బెల్జియం ప్రధాని హెల్ హెన్రీ స్పాక్ రేపు ఇక్కడకు రాబోతున్నాడు.

పశ్చిమ సమాఖ్యను విస్తరించి అమెరికా, కెనడాలను గూడా కలుపుకొనే ఏ ప్రయత్నానికైనా తాను పూర్తి దోహదమిస్తానని కెనడా ప్రధానమంత్రి మెకంజీ కింగు యిటీవలే హామీయిచ్చాడు దీనిపై హెన్రీస్పాక్ ఏవిధంగా వర్తిస్తాడోనని యిక్కడివారు రెడురుచూస్తున్నారు.

జునాఘడ్ పాత బంట్రోతుఅరెస్టు

రజాకార్లతో రహస్య ఉత్తర ప్రత్యుత్తరాలు

జునాఘడ్, ఏప్రిల్ 15: జునాఘడ్ నవాబు పరిపాలనశాలంలో సంస్థాన సెక్రటేరియట్ బంట్రోతుగానున్న ఒకని నేటిపుప్పయం పోలీసులుఅరెస్టుచేశారు.

ఈ బంట్రోతుకూ, హైదరాబాదులో నిరసనకారులకూ మధ్య రహస్యవర్తమానాలు జరుగుతున్నాయనీ, జునాఘడ్‌లో సైన్యము లెక్కడెక్కడవున్నవో రజాకార్లకు ఈ బంట్రోతు తెలియజేస్తున్నాడనీ, గత సాయంత్రం మిలిటరీ అపరాధపరిశోధకులు కనిపెట్టి, ఈతనియింటిని శోధించి, కొంత మందుగుండు సామాను పట్టుకున్న అనంతరం అరెస్టుచేశారు' జునాఘడ్ పరిస్థితినిగూర్చి తెలిసిన కలిపించి గూడా రజాకార్ల కీకడు తెలియపరుస్తున్నాడట.



గంటల పంచాంగం

నర్వధారి నం॥ చైత్ర శు॥ అష్టమి
1948 నం॥ ఏప్రిల్ 17 శనివారం
॥ అష్టమి ప 12-2 తువ్వ రా 11-10 తెల్లవారు
ప 8-10 ల 9-40 కు.
శు॥ నవమి ఏప్రిల్ 18 ఆదివారం
ఆ॥ నవమి ప 9-40 ఆత్రే రా 9-29 తెల్లవారు
ప 11-4 ల 12-38 కు.

ఆంధ్రపత్రిక

నర్వధారి నం॥ చైత్ర శు॥ అష్టమి
శనివారము

అధినివేశ ప్రభుత్వ పునర్నిర్మాణావశ్యకత

అధినివేశ మంత్రివర్గ నిర్మాణ బాధ్యత పూర్తిగ తమదేనని, కనుక అందలి సభ్యుల నెవరిని విమర్శించినను తమ్ము విమర్శించినట్లే యగునని ప్రధానామాత్యుడు పండిత జవహర్లాల్ నెహ్రూగారు అధినివేశ శాసన సభలో ప్రకటించియుండిరి. ఇటీవల అధినివేశ ప్రభుత్వవిధానములు దేశమున నిశిత విమర్శకు గురియగుచున్నవి. మంత్రివర్గపునర్నిర్మాణము జరుగవలెనని తీవ్ర ఆందోళన ప్రారంభమైనది. కాంగ్రెసేతరులు మంత్రివర్గమునుండి వైదొలగవలెనని కొందరు వాదించుచుండిరి. దేశమున విస్తృతముగ జరుగుచున్న ఈ ఆందోళనకు తోడుగ మంత్రులలో నే తీవ్ర అభిప్రాయ భేదములున్నవని, పరస్పర అవిశ్వాసము ప్రబలినదని వదంతులు ప్రచారమగుచున్నవి పండిత జవహర్లాల్ నెహ్రూగారు ఈ వదంతులు నిరాధారములని రేడియోద్వారా ప్రజానీకమునకు హామీ నిచ్చినప్పటికిని, ప్రభుత్వనిర్వహణ విధానమును గమనించిన ఈ వదంతులు కేవలము నిరాధారములు కావని స్పష్టమగుచున్నది. మంత్రివర్గమునకు సమష్టిబాధ్యత ఉన్నప్పటికిని మంత్రులు తమకు ఉచితమని తోచిన విధానములనే అనుసరించుచున్నట్లు కన్పించుచున్నది.

ఏమైనను దేశము సంక్షుభిత ముగనుండి, అరాజకము ప్రబలుచుండగ ఏర్పడిన మంత్రివర్గము లోపరహితముగ నుండుట అసంభవము. దూరదృష్టితో అంత్య లక్ష్యమును మనస్సునందుంచుకొని ప్రధానామాత్యుడు తన మంత్రివర్గమును ఏర్పాటు చేసుకొనియుండలేదు. కాంగ్రెసు కార్యవర్గమునకు కూడ ఆ ఖరు డుణమువరకు వివరములు తెలిసియుండలేదను భావము కూడ ప్రబలినది. వీటన్నింటివలన ఇప్పటి అధినివేశ. మంత్రివర్గము అవసరముగ ఏర్పడినట్లు స్పష్టమగుచున్నది. తమ మంత్రులెవ్వరు వదవి వ్యామోహము కలవారు కాదని హెచ్చరించుచుండి తమ మంత్రి పదవులకు రాజీనామా నిచ్చి మంత్రివర్గమునుండి వైదొలగుటకు సిద్ధముగనుండిరని ప్రధానామాత్యుడు ప్రకటించియుండెను. వాణిజ్యశాఖా మంత్రి గనున్న భాభాగారు రాజీనామా నిచ్చిరి. ప్రధానామాత్యుడు రాజీనామాను అంగీకరించెను. మరొక రిద్దరు కూడ రాజీనామా నివ్వనున్నట్లును, సర్దారు వల్లభాయ్ పటేల్‌గారు కూడ సెలవుతీసుకొనదలచినట్లును, కేంద్రమంత్రివర్గ పునర్నిర్మాణము, శాఖల పునఃపంపకము జరుగవచ్చునని మా బొంబాయి విలేఖరి తెలిపెను.

ఈ సందర్భమున తమకు ప్రాతినిధ్యము కావలెనని బొంబాయి, ఢిల్లీ, ఒరిస్సా ప్రాంతముల వారు ఆందోళన చేయుచుండిరని మాడ మా విలేఖరి తెలిపెను. అధినివేశ మంత్రివర్గమున ప్రాంతీయదృష్ట్యా మానిన అనేక ప్రాంతములకు అనలు ప్రాతినిధ్యము లేకపోవుటయు, కొన్ని ప్రాంతములకు విశేషప్రాతినిధ్యము ఉండుటయు జరిగినది. భాభాగారు రాజీనామా నిచ్చుటకు పూర్వము బొంబాయి రాజధానికి చెందినవారు నల్గురు మంత్రులుండిరి. అట్లే వంగరాష్ట్రమునుండి ముగ్గురుండిరి. దాక్షిణాత్యులు (ఇరువురు తమిళులు, ఒక మళయాళీ) ముగ్గురుండిరి. సంయుక్త రాష్ట్రమునుండి ఇరువురు, పంజాబునుండి ఒకరు, జయరాందాసు దౌలత్‌రామ్‌గారు మొత్తము 14 గురు అధినివేశ మంత్రివర్గమున గలరు. డాక్టరు రాజేంద్రప్రసాద్ గారు రాజీనామా నిచ్చుటవలన బీహారునకు గల ప్రాతినిధ్యము పోయినది. ప్రస్తుతము బీహార్, మధ్యపరగణాలు, అస్సాం, ఆంధ్ర, ఉత్కళ ప్రాంతములకు మంత్రివర్గమున ఎట్టి ప్రాతినిధ్యమును లేదు. భాషాప్రయుక్త రాష్ట్రములపునర్నిర్మాణము జరిగినను మొత్తము 12 రాష్ట్రములకు మించియుండవు. అట్టి సందర్భములందు కేంద్రప్రభుత్వమున వివిధ రాష్ట్రములకు ప్రాతినిధ్యమునగుట కష్టముగాదు.

అధినివేశ మంత్రివర్గ పునర్నిర్మాణము జరుగక తప్పదు. అప్పుడైనను, పరిపాలనా సామర్థ్యమునకు, ప్రభుత్వ సౌష్ఠవమునకు భంగము కలుగని విధముగ, వివిధవర్గములతోబాటు వివిధ భాషాప్రాంతములకు ప్రాతినిధ్యము ఉండునట్లు చూచుట యవసరము. మంత్రులకు సమష్టిబాధ్యత వున్నది. గనుక మంత్రులు ప్రధానికి విశ్వాసపాత్రులైనవారుగ నుండవలసినది. ప్రస్తుతము ప్రాతినిధ్యము లేని ప్రాంతములలో ప్రధానికి విశ్వాసపాత్రులైన సమర్థులు లేరా? ఆరంభదశలోనున్నాము. గనుక, అందరిని కలుపుకొని గమ్యస్థానము చేరవలసియున్నది. గనుక కేంద్రమంత్రివర్గము అన్నిప్రాంతముల విశ్వాసమును పొందగలిగినదై యుండుట అవసరము.

లార్డు మౌంట్‌బాటెన్

జూన్‌నెలలో విరమణ
భాయమేనా?

లండన్, ఏప్రిల్ 15: జూన్‌నెలలో లార్డు మౌంట్‌బాటెన్ గవర్నర్-జనరల్ పదవినుండి విరమించుకొనునే, జూన్ 25 వ తేదీన అల్బర్టుహాలులో, బర్మాలో పోరాడిన బ్రిటిషు సైనికులు బసిపే ద్వితీయ వర్ధంతికి హాజరయ్యేందుకు లండన్ వెడతాడని తెలుస్తోంది.

మౌంట్‌బాటెన్ భవిష్యత్తును గూర్చి లండన్‌లో అనేక ఊహాగానాలు జరుగుతున్నాయి. ఆయనను వైస్రాయ్‌గా బరిగా కొనసాగించాలని కొందరు గట్టిగా వాదిస్తున్నారు. ఆయన తనకు ప్రియమైన నౌకాశాఖలోనే చేరుతాడని కొందరంటున్నారు.

ఇండియా లీగ్ అధ్యక్షత:
జె. జె. సింగ్ ఎన్నిక

న్యూయార్క్, ఏప్రిల్ 15: అమెరికాలోని ఇండియాలీగ్ వార్షికోత్సవ సంవత్సరంలో నేడు జె. జె. సింగ్ వరుసగా ఏడవసారి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. అమెరికన్ రచయిత్రి పెర్ల్ బక్, ప్రసారదయిత డా॥ విన్‌యూటాంగ్, గౌరవాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

మమ్మల్ని యెవరూ నిర్బంధపెట్టలేదు

సౌరాష్ట్రంలో నవానగర్ కలయికపై జాంసాహెబ్ ప్రకటన

నవానగర్ సంస్థాన పరిపాలనాధికారాన్ని సౌరాష్ట్రి యూనియన్ ప్రభుత్వం యీ రోజున స్వీకరించింది. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో నవానగర్ సంస్థానాధీశుడు జాంసాహెబ్ ఉపన్యసిస్తూ, తమ్మెవరూ బలవంతపెట్టలేదని, విశాల భారతమని తేమాన్ని ఆశాంక్షించి, తమతమ హక్కులను అధికారాలను త్యాగంచేశామని జాంసాహెబ్ అన్నాడు.

మిగత ప్రాంతాలుగూడా ఒకటి రెండు నెలల్లో సౌరాష్ట్రి ప్రభుత్వాధిపత్యం క్రిందకు రాగలదని జాంసాహెబ్ వెల్లడించాడు.

'సౌరాష్ట్ర' ప్రజలకు హాయకుల శుభాకాంక్షలు

రాజకోట, ఏప్రిల్ 15: 'సౌరాష్ట్రి యూనియన్' జన్మోత్సవ సంరంభంలో, ప్రజలకు సంస్థానాధిపతులను అభినందించుచు ఈ రోజున భారత ప్రజానాయకులు శుభసందేశాలు పంపారు. "సౌరాష్ట్రియూనియన్ ఉత్సవ సందర్భంలో మీ అందరికీ శుభాకాంక్షలు" అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సందేశం పంపారు.

గాడ్గిల్

ఈ మహత్తర కార్యాన్ని సాధించిన సౌరాష్ట్రి ప్రజలకూ, సంస్థానాధిపతులకు నా అభినందనలు. సౌరాష్ట్రి ప్రజలకు మహోజ్వలమైన భవిష్యత్తు నిశ్చయంగా ఉన్నది. ఇదు కనపరమైన వాతావరణము, సద్భావము కావలసినంతగా ఉన్నది. అచిరకాలంలోనే సౌరాష్ట్రి ప్రజలు ఈ ఉజ్వల భవిష్యత్తు నందుకోగలరని నే నాశిస్తున్నాను. అని గాడ్గిల్ తన సందేశంలో తెలియజేశాడు.

డా॥ పట్టాభి

అఖిలభారత సంస్థాన ప్రజామండలి ఉపాధ్యక్షుడైన డా॥ పట్టాభి సీతారామయ్యగారు యీ మహత్తర సందేశం పంపించారు. కథియావార్ రాజకీయోద్యమానికి మార్గదర్శకమైంది. కథియావార్ స్వప్నం ఫలించింది. ఈ మహాకార్యాన్ని సాధించినందులకు పేరు ప్రతిష్ఠలన్నీ కథియావార్ ప్రజా నాయకులకే భారతదేశంలో మిగతా సంస్థానాల కన్నిటికీ కథియావార్ మహోజ్వలమైన ఆదర్శంగా మనగలుగుగాక.

బి. జి. ఖేర్

"సౌరాష్ట్రి నిర్మాణం భారత భవిష్యత్తుకు ఒక శుభసూచన. చిన్న చిన్న సంస్థానాలన్నీ ఒక పెద్ద సంస్థానంగా సమైక్యమవడం చాలా ఉత్తమమైనది. సౌరాష్ట్రం సౌభాగ్య వంతమైనదిగా విరాజిల్లవలెనని నా కోరిక" అని బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్ తన సందేశంలో తెలియజేశాడు.

మౌగల్ పథకం: యూరప్ దేశాల వ్యవస్థ

ఒడంబడికపై సంతకాల ప్రయత్నం

పారిస్, ఏప్రిల్ 15: పూర్వలోకపథకంలో పాల్గొంటున్న 16 దేశాల ప్రతినిధులు పరస్పర ఆర్థిక సహకారానికి ఒక వ్యవస్థను తయారుచేసుకున్నారు. వ్యవస్థ స్వభావాన్ని నిర్ణయిస్తూ ఇదొక తయారు చేసిన మసాయిదా ఒడంబడిక, రేపటి సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడుతుంది. పూర్వలోకపథకాన్ని అమలుజరపడానికి ఏర్పరచిన ఈ నూతన వ్యవస్థలోని ముఖ్యాంశాలు ఇవి:

(1) కౌన్సిలు. ఇందులో 16 దేశాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

(2) కార్యవర్గం—17 దేశాల ప్రతినిధులు మాత్రమే ఇందులో సభ్యులుగా ఉంటారు; కార్యవర్గానికి ఆదీనంగా ఒక సబ్‌కమిటీలు ఏర్పాటు చేయబడతవి.

(3) సెక్రటేరియట్. పరస్పరవర్తక వ్యాపారాలకు గల ప్రతిబంధకాలను (సుంకాలు మొదలైనవి) నిర్మూలించడానికి, 16 దేశాలు ఒప్పందంచేసుకున్నవి.

కాన్సిలుచేసే నిర్ణయాలన్నీ పరస్పరాంగీకారంమీద చేయబడతవి., అంటే దేని మీదా వోటు తీసుకోవలసిన అవసరం ఉండదు. 16 దేశాల సర్వసభ్యసమావేశం రేపు సమాప్తంగానే పాశ్చాత్య కూటమి అయినందుకు విడిగా సమావేశం అవుతారు; ఈ సమావేశంలో పాశ్చాత్య కూటమి "సంఘటితంపుల సంఘానికి" సంబంధించిన విషయాలమీద విదేశాంగ మంత్రులు చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

వీరేశలింగం శతవార్షిక జయంతి

(1-వ పేజీ తరువాయి)

మహాబుద్ధి దయానందుని లాగా ప్రజా నీకపు భక్తి నిష్ఠతత్పరతలను అనుభవించనే లేదు; కాని రాంమోహన్ దయానందులు చేసినంత మహాయుద్ధాన్ని వీరేశలింగం కూడా చేశాడు. సనాతన బ్రాహ్మణులను అతి సున్నితమైన వ్యవహారాల్లో ఎదుర్కొనవాల్సి వచ్చింది—ఏవి అవి?—స్త్రీ పురుష వివేకాలు, వితంతు వివాహము, రాజారాం మోహన్‌రాయ్‌లాగా శాస్త్రాలను తనవాదనల్ని బలపరచుకోటానికి ఉపయోగించు కున్నాడేకాని, దయానందుని లాగా సాధికారంతో కాసిందలేదు. వీరేశలింగం, ఆధ్యాత్మికతత్వాన్నిగాని, జాతీయతను గాని తనకు సహాయంగా తీసికోలేదు. ఆయన చేసిన యుద్ధంలో జేవురూ లేదు - స్వరాజ్యమూ లేదు

వీరేశలింగం ముఖ్యంగా, అభివృద్ధి కాముడు, మానవత్వమే ప్రధానంగా కలవాడు. అందుకల్ల హేతుబాదాన్ని, ప్రపంచజ్ఞానాన్ని, స్వాతంత్ర్యతత్వాన్ని, మానవత్వాన్ని మాత్రమే నమ్ముకుని పని ప్రారంభించాడు. ఆయన భయంకర వ్యతిరేకతను ఎదుర్కొనవాల్సి వచ్చింది. ఒకసారి కొందరు ఆయన ఇంటిని తగలపెట్టాలని ప్రయత్నించారని, కాని రాజమండ్రి విద్యార్థులు ఎంతో విశ్వాసంతో తమ క్షాత్రధర్మంగా ఆయన ఇంటికి కాపలా కాచారని కూడ చెప్పాడు. యెంతో హృదయవిదారకమైన మరొక అనభవాన్నిగూడా చెప్పాడు. సంస్కరణోద్యమ ప్రచారంలో ఆయనతో పనిచేస్తున్నవాళ్ళు, తమ కుటుంబాల్లో అలాంటి సంస్కరణలను అవసరపడ వచ్చినప్పుడు ప్రవేశపెట్టటానికి ఇష్టపడలేదట. అలాటివారి పేర్లేమి నేను బట్టబయలు చేయదల్చుకోలేదు—వారు మరణించారు. గతాన్ని మరణించినవారితోపాటు పాతిపెడ్దాం. వీరేశలింగం జీవించే ఉన్నాడు. ఆయన మృతజీవుడు. ఆయన విషయాన్నే నిచారించుదాము.

సాహిత్యం ఒక ఉపకరణం

తమ ఉద్యమ వ్యాప్తికి సాహిత్యాన్ని ఒక ఉపకరణం చేసుకున్నాడు. గ్రాంథిక రచనతో మౌలియర్ అభిక్షేపణలు, వీరేశలింగాన్ని ఉత్తేజపరిచాయి. ప్రహసనల ద్వారా, వీరేశలింగం హిందూ సంఘాన్ని తీవ్రంగా అభిక్షేపించాడు. హిందూ సాయపల్ని నిర్దాక్షిణ్యంగా అభిక్షేపించాడు. కన్యా విక్రయ, వర్జ్యహేళన చేయటంలో వీరేశలింగం అందవేసిన చెయ్యి. పూర్వాచారపరాయణులను, సనాతనులను, పుటకపెంపకాలనుంచి కేవలం కపటులుగానే భావించాడు. సనాతనాచారపరులైన కొందరు వ్యతిరేకులను ఆయన కించపరచి, కొంత అన్యాయం చేశాడనే చెప్పవచ్చు. ఎందుకంటే వారిలో ఎక్కువమంది వారి ఆచారాలు ఏమైనప్పటికి, గట్టి చిత్తశుద్ధితో వ్యవహరించిన వారే.

అణువు బాంబ్!

సత్యరాజ పూర్వదేశ యాత్రలు అనే గ్రంథం, స్విట్జ్ వ్రాసిన గలివర్స్ ట్రావెల్స్‌కు అనకరణం. దాన్లో స్త్రీలకు పురుషులు చేసిన అన్యాయాలను ఎత్తి చూపుతూ, స్త్రీల నిర్దాక్షిణ్యాధికారం క్రింద పురుషులు బాధపడుతున్నట్లు కల్ల క్రీడులుగా చిత్రించాడు. జర్మన్ రచయితల్లో గొప్పవాడైన పీటర్‌యొక్క సమాధి శాసనంపైన, కలంకంటే, కత్తి చిత్రించటం భావ్యమన్నాడు. అలాగే వీరేశలింగం సమాధి శాసనం పైన కత్తినే చిత్రించాలి. కత్తికంటే మీకు ఇష్టం ఉంటే, అణువు బాంబును చిత్రించవచ్చు! దాన్ని బట్టి ఆంధ్ర సంఘంలో ఆయన ఉద్యమంవలన కలిగిన తీవ్ర ఫలితాలను వర్ణించటానికి వీలవుతుంది.

వితంతువుల పునర్వివాహాలు, ఆయన ఉద్యమంలో గల్లా ఎక్కువ సంతోషాన్ని రేకెత్తించాయి. పొరుగువుల దరు ఉద్వేగ పూరితులైయారు. ముఖ్యంగా బ్రాహ్మణులు ఆవేశపడ్డారు. కాని వీరేశలింగంగారి కార్యక్రమం చాలా సమగ్రమైనది. పరోక్షమైనది. ఆయన స్త్రీలకు విద్యకావాలన్నాడు వారికి పురుషులతో పాటు సమానహక్కులు, స్వతంత్రత అవసరమన్నాడు. భార్యలు, భర్తలకు సమానులు కావాలనని వాదించాడు. తనకు అవకీర్తి సంక్రమిస్తుందని గాని, తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనలని భయపడ్డాడని గాని, వీరేశలింగం పనకాడలేదు. ఆయన అత్యంత సాహసి. విశ్వాస పాత్రులైన కొందరు శిష్యులు ఆయన చుట్టూ చేరారు. ఆయన రచనలు తెలుగు దేశంమంతటా అమ్ముడు పోయాయి. పోన్లు ఖర్చులు తక్కువగా ఉంటే అరోజాల్లో, తనకు సెలకు మువ్వకి రూపాయలు పోస్టుఖర్చు అవుతున్నదని, ఆయన జాకు చెప్పాడు. ముప్పాతిరూపాయలకే ఒక తెలుగు పండితుని నెలజీతం! ఆయన గ్రంథాలపై చాలా ధనాన్ని సంపాదించిన మాట వాస్తవమే. కాని డబ్బుకోసం ఆయన గ్రంథాల్ని రచించలేదు. పూర్వాచారాల్ని సమూలంగా నాశనం చేయటమే ఆయనలక్ష్యం. మెలెమెల్లగా, తన అభివృద్ధి తత్వాన్ని, మానవతత్వాన్ని వ్యాప్తిచేస్తూ పుళోగమించసాగాడు. చివరకు తను జన్మించిన సనాతన కులపు ఆచారాల్ని, కులాన్ని దంభాన్ని వదిలేశాడు. తను బ్రహ్మ సమాజికుడనని చెప్పుకునేవాడు. ఆయన బ్రహ్మసమాజ తత్వం ఆయన జన్మనుంచి పుట్టుగవచ్చింది కాని, ఎక్కడో జన్మించిన మతాన్ని ఆయన అవలంబించలేదు.

పాండిత్య ప్రకర్ష

ఆయన తెలుగురచనా నిపుణత్వాన్ని గురించి నేను ఇంతవరకు ఎక్కువగా చెప్పలేదని మీరు ఆశ్చర్యపడవచ్చు. శాలివాహన రచనలను, ఇంకను అనేక ఉత్తమ రచనలను ఆయన అనువదించాడు. నేను రచించిన శుద్ధ ఆంధ్ర నిరోష్ఠ్య నిర్వచన సౌష్ఠవం ప్రస్తుతం కాదగ్గదలేదు ఆయినా వీరేశలింగం రచనావటిమనుగురించి కాస్త బాగా జ్ఞాపకమున్నది. పండితులనుకూడా రంజింపచేయగల సాహిత్య ప్రాపీను ఆయనకున్నది. తెలుగు గద్యరచనను ఆయన వ్యాప్తిలోకి తెచ్చాడు. కవిలారచనను, అభిక్షేపణా రచనలలో ఆయన నిర్దయస్తుడు. కాని ఆయన తెలుగు సాహిత్య క్షేత్రంలో చాలా గొప్పవాడు కాడనే నా అభిప్రాయం. పండితులు నన్ను విమర్శిస్తే విమర్శించవచ్చు, నా దృష్టిలో నన్నయ, చిన్నయంత గొప్పవాడు, వీరేశలింగంకాడు. జాతీయ వీరుడనుటకు, హిందూసంఘ నిర్మాతలలో నొకడగుటకు వీరేశలింగం గారికిగల పాండిత్యంగాని, కవిత్వరచనగాని కారణాలు కావు ఆయన ఒక కార్యవాదిగామాత్రమే మృతజీవుడై, కన్యాశుల్కమారణంచి హిమాలయాల వరకుగల ప్రజానీకమొక్క నిష్ఠగౌరవానికి పాత్రుడైనాడు.

నేడు స్త్రీలు ఆస్తి హక్కులతగిలి ఉంటున్నారు; పశిపిల్లలకు పెళ్లి చేయటం, మానవన్యాయం క్రింద నేరమయినట్లే, ప్రభుత్వ న్యాయం క్రిందకూడా నేరమయింది; వితంతువివాహాలంటే ఎవరూ ముక్కుమీద వేలువేసుకోవటంలేదు; వర్ణాంతర వివాహాలకు శాసనరీత్యా అభ్యంతరంలేదు; ఇన్నిటికి కారణభూతుడయిన వీరేశలింగం చిరస్మృతి, కృతజ్ఞతతో, ఆయన ప్రతిభకు మేరకు లిచ్చి, మనసుందరచూడు, ముఖ్యంగా స్త్రీలు, ఆ జ్యోతిముందు భక్తిగౌరవాల్తో నమోవాకములు సర్పించుదాము.

పూర్వాచారం - అభివృద్ధి

ఆచారం, అభిప్రాయం, శాసనం, మూర్తిక్రియయు లాంటివి. వాటికగల సంబంధబాంధవ్యాలు మారుతూవుంటాయి. జీవితపు ఒత్తిడిక్రింద జన్మించిన ఆచారమే, శాసన నిర్మాణానికి ఆధారమవుతుంది. ప్రజాభిప్రాయపు ప్రాపులేనిదే, శాసనానికి నిలకడ వుండదు. పురాతనాచారాలనే పట్టుకొని పాకులాడేటటువంటి సంఘంలో అభివృద్ధి ఆరికట్టబడుతుంది. కొద్దిమంది మేధావులు సంఘప్రగతికై సంస్కారభావాల్ని ప్రచారం చేస్తారు. అట్టి భావాలులేనిదే అభ్యున్నతి, సంఘశక్తి మనలేవు. అట్లయితే అవసరశాసనాలు నిర్మితమై, అవరోధాలన్నీ తొలగిపోతాయి. అట్లయితే అభ్యుదయ యావకాశాలు లభిస్తాయి. ప్రస్తుతం భారతదేశంలో ఇలాంటి అవకాశాలు లభించాయి. వర్ణాంతరవివాహాలు, హరిజన దేవాలయ ప్రవేశాలు, సాంఘిక స్వతంత్రత నిర్మూలన మొదలైనవి శాసనం చేయటానికి వీలుకలిగింది. అయితే ప్రజాసామాన్యంలో భావవ్యాప్తి విస్తృతంగా జరగకపోవటంవల్ల ఆచరణలో జాప్యంజరుగుతోంది. శాసనాలు ఉనికిలోనే వున్నాయి కాని, జీవితమే అభివృద్ధికి దోహదంగా వుంది. శాసనం, సంఘంకూడా విరోధంగా వున్న సమయంలో, సంఘంలో పోరాడిన వీరేశలింగంవంటి మహనీయులవట్ల సంస్కారప్రియులం నిర్వర్తించాల్సిన కర్తవ్యం ఎంతైనా ఉంది ఇటీవల జరిగిన శాసనాలను ఆచరణలోపెట్టటానికి, సంస్కర్తల ఆశయాలను సాధించటానికి, ప్రజా సహకారం అవసరంలో ప్రచారంచేయవలసిన అవసరం చాలా ఉంది. ఇట్టి ప్రచారానికి మన జీవితాన్ని అంకితంచేసి శ్రీ వీరేశలింగం ఎనభయవసంవత్సరాల క

చిట్ టెండరు నోటీసు

సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసు, ధవళేశ్వరం సర్కిల్, ధవళేశ్వరం.

"విశాఖపట్టణము ఆంధ్ర మెడికల్ కాలేజి శాలూకు, పాత మెడికల్ కాలేజ్ భవనాలు తిరిగి కట్టుటకు" 12-5-48 తేదీ సాయంత్రము 4 గంటలవరకు, విశాఖపట్టణము సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారినే విశాఖపట్టణములో వారి ఆఫీసునందు, సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును.

2. టెండర్లు నిర్ణీతఫారములలో టంపవలెను. వీటిని ఫారములు విశాఖపట్టణములోని విశాఖపట్టణము సౌత్ డివిజన్ ఆఫీసునందు కొనగలరు.

3. సెట్టు 1-కి రు 30/-లు చొప్పున చెల్లించి, టెండరు నోటీసు, షెడ్యూల్సు, ప్లానులు సెట్టు ఎగ్జిక్యూటివ్ యింజనీర్ ఆఫీసునుండి పొందవచ్చును. ఈ సామాన్లు ఏ కరిస్తితులలోను వాపసు చేయబడవు.

4. విశాఖపట్టణములో, విశాఖపట్టణము సౌత్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి ఆఫీసులో పనిరోజులలో ఉదయము 11 గంటలు సాయంత్రము 5 గంటల మధ్య ఎప్పుడైనను టెండరు డాక్యుమెంట్లు కంట్రాక్టు డాక్యుమెంట్లు చూచుకొనుటకు దొరకును.

5. రెగ్యులర్ టెండరు నోటీసులోని నిబంధన ప్రకారము, టెండరుదారు రు 18,000/-లు ధరావతు పైకము కట్టవలెను.

6. పైన 5-వ పేరాలో తెలిపిన నిబంధన ప్రకారము లేని టెండర్లు నిరాకరింపబడును.

7. గెలుపొందిన టెండరుదారు డిపార్టుమెంటల్ లంప్ సం ఫారం P W.D V-53 మీద, అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

(సం) పి. వెంకటరమణరాజు,
సూపరింటెండింగ్ యింజనీరు,
10-4-48. ధవళేశ్వరం సర్కిల్.

అంధ్రబ్యాంక్, లిమిటెడ్.

మేరు హోల్డర్లకు నోటీసు

దిగువ కార్యక్రమము జరుపుటకు బ్యాంకుశాలూకు 24-వ వార్షికసర్వసభ్య సమావేశము మచిలీపట్టణము, కంటోన్మెంటు రోడ్డుమీద, బ్యాంకు రిజిస్టర్డు ఆఫీసునందు 1948-వ సం॥ మే 9-వ తేదీ ఆదివారము సాయంత్రము 4 గంటలకు జరుగునని యిందుమూలముగా తెలియపరచడమయినది.

1. 1947-వ సం॥ డిసెంబరు 31-వ తేదితో అంతమైన సంవత్సరమునకు డైరెక్టర్ల నివేదిక, బ్యాంకుశాలూకు ఆడిటు చేయబడిన బ్యాలెన్సు షీటు, లాభనష్టముల కాతా అందుకొనుట.

2. డివిడెండు డిక్లేరుచేయుట

మొత్తము పాలుకు 6% వంతునడివిడెండు, 2% బోనసు అగునట్లు 31-12-47 సం॥తో అంతమగు అర్థ సంవత్సరమునకు ఇక్కడ కంటాక్టులేకుండ, సాలుకు 6% వంతున డివిడెండు, 2% బోనసుడైరెక్టర్లు శిఫారసుచేసి యున్నారు.

3. నలుగురు డైరెక్టర్లను యెన్నుకొనుట మెసర్సు మద్ది సుదర్శనం, పి. పార్థసారథి నాయుడు, దారా విశ్వేశ్వరరావుగార్లు సెం 94 ఆర్టికిల్ క్రింద రిటైరగుచున్నారు. వీరు తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులు తరువాత డైరెక్టర్లపదవిలో చాలకాలము నుండి యున్నవారిలో కొరకగు శ్రీ డి. సూర్యరావుగారు తమంతట తామే రిటైరగుటకు కోరియున్నారు. వీరు గూడ తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులు.

4. ఈ సాలుకు ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట. రిటైరగుచున్న ఆడిటర్లు మెసర్సు బ్రహ్మయ్య అండ్ కో., సి. హెచ్. వి. లక్ష్మయ్య అండ్ కో., వారు తిరిగి నియమింపబడుటకు కోరుచున్నారు.

మేరు ట్రాన్సఫరు పుస్తకములు 1948-వ సం॥ ఏప్రిల్ 26-వ తేదినుండి 1948-వ సం॥ మే 8-వ తేదివరకు రెండుకోలాలు పడి, మూసి యుంచబడును. ఆ కాలపరిమితిలో మేర్ల ట్రాన్సఫరు రిజిస్టరు చేయబడదు.

(బోర్డువారి అనుమతిని)

కే. వారణాసి,
M. A., B. Com., LL. B.,
4-4-1948. C. A. I. I. B.,
జనరల్ మేనేజరు, మచిలీపట్టణము.

వెరిసిన వెంట్రుకల ఔషధమిది

రంగు మారినవెంట్రుకలు ఆయుర్వేదవిధిత్వ, తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసుచేయబడును. తెలుపు కొంచమైనా యుండినదూ 2-8-0 మధ్యరకమైనా యుండిన దూ 3-8-0 పూర్తిగా యుండిన దూ 5-0-0.

గమనింపు:—ఇది మెదడుకు కంటికి మహాపోషణ నిచ్చు ఔషధము.

Dinraksh Aushadhalaya,
No. 314 P. O. Rajdhanavar (Hazaribagh)

కాశ్మీర్ సమస్య:

పాకిస్థాను సంతృప్తిపరచడానికి భద్రతామండలి తాపత్రయం

ఇండియా ఆశయాలకు ప్రతికూలంగా అధ్యక్షుడు లోపెజ్ కొత్త ప్రతిపాదన

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 15: కాశ్మీర్ సమస్యపరిష్కారానికి భద్రతామండలి అధ్యక్షుడు డా॥ ఆల్ఫ్రెడ్ లోపెజ్ (కొలంబియా) తయారుచేసిన కొత్త ప్రతిపాదన రేపు శనివారంనాడు మండలి సర్వసభ్యసమావేశానికి నివేదింపబడనున్నదని రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

ఈ ప్రతిపాదన వివరాలు చాలా గోప్యంగా ఉంచబడుతున్నప్పటికీ, లోగడ చైనాప్రతినిధి డా॥ ట్సియాంగ్ అభ్యర్థుడుగా ఉన్నప్పుడు సూచించిన ప్రతిపాదనకు, డా॥ లోపెజ్ ప్రతిపాదన ముఖ్యవిషయాలలో చాలా భిన్నంగా ఉన్నదని, అటు నా ఇండియా పాకిస్థానులకు, యిదివరకు ప్రతిపాదన లన్నింటికంటె యిది అంగీకారయోగ్యంగా ఉండవచ్చునని రాయిటర్ విలేఖరి అభిప్రాయపడుతున్నాడు.

